జగదీశ్వర శతకము

13286

శ్రీ

జగదీశ్వరశతకము.

ఇది

చామర్లకోట భీమవరగ్రామ కాపురస్థుఁడును మండవేముల

వెంగయాఖ్య సుధీమణి పుత్రుండునగు

వెంకయాఖ్యునిచే రచింపంబడి

బ్రహ్మశ్రీ ఏలేశ్వరపు సుబ్రహ్మణ్యశాస్త్రుల

వారివలనఁ బరిష్కరింపఁబడి

చామర్లకోట కాపురస్థులును శ్రీపరమేశ్వర చరణారవింద

మరందపానతుందిలేందిందిరాయమానమానసులునగు

గున్నాబత్తుల సుబ్బయ్యగారిచేఁ

బ్రకటింపబడియె.

మొదటికూర్పు 500

కాకినాడ

కమలాముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1914.

౪. గొబ్బున నీశ్వాసశతకం

బబ్బురముగ గాంచిజనుల ♦ కందరకుముదం
బబ్బగ గున్నాబత్తుల
సుబ్బయ ముద్రింపఁజేసె ♦ సొంపుదలిర్పన్.

శ్రీరస్తు.

శ్రీజగదీశ్వర శతకము.

మత్తకోకిల వృత్తములు.

శ్రీకరంబుగ నీపదాంబుజ ♦ సేవ జేసెడివారికిం
బ్రాకటంబుగఁ బాపసంఘము ♦ బాసిముక్తి నొసంగవే
పాకశాసనపూజితా నిజభక్త ♦ సంచయరాజితా
శ్రీకళానిధిశేఖరా హర ♦ శ్రీకరా జగదీశ్వరా॥

కోరి మక్కువమీఱ శ్యాముల ♦ కోటలో వసియించి బల్
వ్రతాగ్రులనన్విధియించి సాధులఁ ♦ గూర్మినిత్యము బ్రోచునీ
సారసామల పాదయుగ్మము ♦ సారెకుం భజియింపఁగాఁ
జేరనైతిని నేరనైతిని ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 2

నిత్య నిర్మలరూప శాశ్వత ♦ నిర్వికార నిరంజనా
సత్యమూర్తి గజాసురాంతక ♦ సర్వపాప విభంజనా
సత్యశీల మునీంద్రవందిత ♦ సాంబ శ్రీపరమేశ దు
ష్కృత్యముల్వడిబాపి ప్రోవర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 3

ఎన్నినోములు నోచుకొన్నను ♦ నెన్ని పూజలు చేసి యిం
కెన్ని దానము లిచ్చికొన్నను ♦ నెన్నివిద్యలు నేర్చి మే
మెన్ని యోగము లభ్యసించిన ♦ నేమిలాభము దేవ నిన్
జెన్నుమీఱఁగఁ గొల్వకుండిన ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 4

దేవదేవ పరాత్పరా హర ♦ దీనబాంధవ శంకరా
భావజాంతక లోకపాలక ♦ భక్తనీరజభాస్కరా
శ్రీవధూపతిమిత్ర సద్గుణ ♦ శీల నీమృదుపాదసం
సేవఁ జేయుతలంపొసంగుము ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 5

చూపుతోపలి పాపలందున ♦ సూర్యచంద్రుల రీతిగా
దీపకాంతుల భంగి వెలెసి ♦ దివ్య తేజము గాంచిలో
జాపలంబులణంచి నిన్మది ♦ సన్నుతించెడి సాధునిన్
శ్రీపదంబుల జేర్చియేలవె ♦ శ్రీకరా జగదీశ్వరా।

కాలకూట విషంబుపుట్టిన ♦ కాలమం దమరావళుల్
కాలు నీపదపద్మయుగ్మము ♦ గ్రక్కునన్ నుతిజేసి మ
మ్మేలనే శివయేలవేయన ♦ యేలవే కృపవారి న
చ్చీల యాగరళంబు ద్రావియు ♦ శ్రీకరా జగదీశ్వరా।

కాలుచుండు మృకండపుత్రుని ♦ కంఠసీమను పాశమున్
గాలుఁడంతట వైవనాతఁడు ♦ గాంచి కేల్గవ మోడ్చిరో
శూలిశంకర కానవేయని ♦ సుస్థిరంబుగ వేడది
క్కేల సత్కృప జూచిప్రోవవె ♦ శ్రీకరా జగదీశ్వరా॥

లోకము ల్పదునాల్గు సల్లస ♦ రోజ మిత్రుడు చంద్రుడుల్
భీకరంబయినట్టి మృత్యువు ♦ పెక్కు మానవ కోటులుల్
నాకవాసులు సిద్ధులున్ సుర ♦ నాయకా భవదాజ్ఞలం
జేకొనన్గద వెల్గుచుందురు ♦ శ్రీకరా జగదీశ్వరా।

ఇందుశేఖర వహ్నిలోచన ♦ యీశ్వరా త్రిపురాంతకా
నందివాహన మారసంహర ♦ నాగభూషణ రక్షకా
ఇందిరాపతి మిత్రసాంబ మ ♦ హేశ్వరా హారముక్తిదా
జెందడే నినుగొల్చునాతఁడు ♦ శ్రీకరా జగదీశ్వరా।

ఈవసుంధరఁ బుణ్యకార్యము ♦ లేవిసల్పి యెఱుంగనీ
పావనాంఘ్రుల జూపిసంసృతి ♦ బాధలెల్లను మాన్పవే
ఈ వెదిక్కని నమ్మియుంటిని ♦ యీప్సితార్థములియ్యవే
శ్రీవధూపతిమిత్ర శంకర ♦ శ్రీకరా జగదీశ్వరా।

నీమహామహిమంబులెన్నగ ♦ నిర్జరాదుల కైన నా
సోమ సూర్యుల కైన వారిజ ♦ సూతి కైన నశక్యమా

నీమహిమఁ గనుపామరుండను • నెన్న నేర్తునె నిన్నుదిగా
సేమమియ్యవె శంకరాహార • శ్రీకరా జగదీశ్వరా। 12

చండికావర దక్షయాగము • జక్కడంచిన దేవరా
దండిగా తిగపోళ్ళ గూల్చిన • దైవమా పరమేశ యా
ఖండలారిమురాంతదోర్యుగ • గర్వభంజన శంకరా
చెండియాపద లెల్లఁబోవర • శ్రీకరా జగదీశ్వరా 13

నాగకంకణ నీపదంబుల • నమ్మికొల్చెడి భక్తుడన్
బాగు సేయక మోహపాశము • జక్కడంచి పరేశవే
వేగనీదరి నన్ను జేరిచి • ప్రేమమీరగ బ్రోవవే
శ్రీగుణాకర లోకపూజిత • శ్రీకరా జగదీశ్వరా 14

పాపకర్ముడ క్రూరచిత్తుడ • బామరుండనులుబుడన్
గోపవంతుడ దుర్గుణుండను • గుచ్ఛితుండను హీనుడన్
నీపదంబుల వీడుచుందును • నేరమెంచక వేగనన్
శ్రీపరాత్పర రారబోవర • శ్రీకరా జగదీశ్వరా 15

శ్రీగిరీశ భవాని నీదుశ • రీరమందున నుండఁగా
నాగవర్ణము నిండికుత్తుక • నాణెమై గనుపట్టఁగా
బాగుఁగాఁ దలగంగ పొంగుచు • భవ్యమై వెలుగొందఁగా
శ్రీగుణాకర వచ్చిపోవర • శ్రీకరా జగదీశ్వరా। 16

బోయ కన్నయ భక్తుఁడొక్కఁడు • బొందుఁగా నొక దొన్నతోఁ
బాయకెంతయు దెచ్చిమాంసము • భక్తితో నిడి మ్రొక్కఁగా
శ్రేయమంచు భుజించి వానిని • వెంట జేరిచి ముక్తిరా
జేయువే కరుణాకరా హర • శ్రీకరా జగదీశ్వరా। 17

నిన్ను నాత్మ నుతించుచుండిన • నిల్చునే సకలాపదల్
నిన్ను నాత్మను వేడుచుండిన • నిల్చునే బహుపాపముల్
నిన్ను నాత్మ స్మరించుచుండిన • నిల్చునే భవబంధముల్
చిన్నిజాబిలి దాల్ప శంకర • శ్రీకరా జగదీశ్వరా 18

పొట్టకూటికి కాషికోకలు • భూతి బూసేలు దాల్చి ని
న్నట్టకేలకు నైనగొల్వ • యీషణత్రయభ్రాంతి బో
గొట్టనేరక యుండుమానవ • కోటిముక్తి వధూమణిం
జెట్టబట్టి సుఖింపనేర్చునె • శ్రీకరా జగదీశ్వరా॥ 19

అష్టదిక్పతులబ్జసంభవుఁ • డాదిగా గలదేవతల్
కష్టపెట్టక ప్రోవుమన్నను • గ్రక్కునన్ గృపఁగావవే
కష్టపెట్టక కావరాహర • కంజలోచన మిత్రవర్గ
శిష్టపూజిత లోకపాలక • శ్రీకరా జగదీశ్వరా। 20

ఉల్లమందున ముగ్ధసంయమి • యో మహేశ్వర పార్వతీ
వల్లభాయని సన్నుతించుచు • వందనంబొనరింపఁగాఁ
జల్లఁగాదయఁజూచి వానిని • సాంబ సద్గతిఁ జేర్చిరం
జిల్లఁజేయవె ముక్తిదాయక • శ్రీకరా జగదీశ్వరా॥ 21

పాలమీఁగడకన్న మామిడి • పండ్లకన్నను జక్కనౌ
పాలకన్నను గండచక్కెర • పానకంబులకన్న బల్
మేలు ద్రాక్ష ఫలాళికన్నను • మించి నీమృదు నామముల్
శ్రీలసద్గుణ చాలఁగారుచి • శ్రీకరా జగదీశ్వరా॥ 22

పాపపుంజముఁ గర్మముల్ నను • బట్టి బాయక శంకరా
రాపుచున్నవి యేమిసేయుదు • రక్షకా పరమేశ్వరా
యాపదావళి బాపుసామివి • యంచునమ్మితి నోహరా
శ్రీపరేశ్వర రారప్రోవర • శ్రీకరా జగదీశ్వరా॥ 23

అన్న!ము న్నల మాతృగర్భ గు • హాంతరంబున నిల్చనే
నెన్నశక్యము గాని కష్టము • లెల్లనొందితి నయ్య నా
చిన్నిప్రాల్గాని మాతృగర్భముఁ • జెప్పఁబోవక సత్కృపన్
జిన్నిజాబిలి దాల్పప్రోవర • శ్రీకరా జగదీశ్వరా॥ 24

విత్తమున్ హయకుంజరంబులు • వెండిగిన్నెలు బంట్లుసం
పత్తు లక్కలు బుత్రమిత్రులు • బాంధవుల్ ధనధాన్యముల్

మత్తతన్ స్థిరమంచు మూర్ఖుఁడు ♦ మానసంబున నమ్మనిన్
జిత్తమందు దలంప నేరఁడు ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 25

కాలమద్యముగ్రోలిసొక్కుచు ♦ జారచోరులఁగూడుచుం
జాలగొంటులచెల్మిఁజేయుచు ♦ సాధుల౯గనితిట్టుచుం
జాలనుద్దులఁబల్కుచున్ భువి ♦ సంచరించెడియొడ్డిదు
శ్శీలుఁడై నరకంబునొందఁడె ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 26

మక్కున౯బరవిత్తముంగని ♦ మంటిగడ్డగనెంచుచు౯
గ్రక్కున౯బరభామినింగని ♦ కన్నతల్లిగఁజూచుకొం
చక్కన౯భువిభూతజాలము ♦ లాత్మఁగాఁగనుయోగుల౯
జిక్కులెల్లనుబాపిబ్రోతువు ♦ శ్రీకరరాజగదీశ్వరా॥ 27

సంతకూటమువంటిసంసృతి ♦ జాలమందునవాంఛకా
సంతమైననులేదునామన ♦ సారనెమ్మదిభక్తితో
గంతుసంహార యెంతమ్రొక్కిన ♦ గావకుండుటన్యాయమా
చింతలన్వడిబాపిప్రోవర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 28

జన్మసంఘములందుమానవ ♦ జన్మమేగద శ్రేష్ఠమా
జన్మమందుననీపదద్వయ ♦ సారసంబులుగొల్చిన౯
జన్మసాగరమందుద్రోయక ♦ సద్గతి౯వడిఁజేర్పవే
చిన్మయాపరమేశశంకర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 29

ఎల్లజబ్బులకున్కిపట్టయి ♦ యెల్లచింతలపుట్టయై
యెల్లనిందలపేటయైకడు ♦ నేహ్యమౌతనువు౯సదా
యెల్లయోగులురోసినిన్మది ♦ నింపుతోభజియించిభా
సిల్లుచుందురుభావజాంతక ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 30

ఎట్టికిల్బిషకర్మజాలము ♦ లెన్నిసల్పితినోహరా
పుట్టికష్టమునొందుచుంటిని ♦ ముక్తిదాయకశంకరా
యెట్టికష్టమునైనబాపెడి ♦ యీశకోపమదేలరా
చెట్టబట్టబిరాన్నపోషర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 31

తీరుగా మదినిల్పి నీమృదు ♦ దివ్యపాదసరోజముల్
జేరి సంసృతిబాధ లెల్లను ♦ జెందవేయని భక్తితో
సారె సారెకు వేడుచుండెడి ♦ సజ్జనావళియూడల్
చేరి వేగమ బ్రోవవే హర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 32

బత్తి నీపదసారసంబుల ♦ బట్టి కొల్చెడి యోగులో
మిత్తిగొంగ వనాళి నుండిన ♦ మేల్ గృహంబుల నుండినన్
ముత్తికన్ను మహిమింక్కులి ♦ మోద మొందుచు నుండరే
చిత్తజాంతక లోకపాలక ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 33

నీటు మించిన బాలు మించిన ♦ నీపదాబ్జములింపుతో
మాటిమాటికి వేడుకొందును ♦ మానసాబ్జమునందు నీ
సాటి వేల్పులు లేరు దానవ ♦ సంహరా హరదాసుడన్
జేటులెల్లను బాపిబ్రోవర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 34

అన్న దమ్ములు రాజ్యమున్ బ్రతు ♦ లందలంబులు గుఱ్ఱముల్
మిన్ను ముట్టెడి మేడలిండ్లును ♦ మేల్పు తుల్సుతులాప్తులిం
కెన్న శక్యము గాని సంపద ♦ లిమ్ము టంచును గోరఁ; నన్
జిన్నబుచ్చక బ్రోవరా హర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 35

భోగిభూషణ శంకరా భువి ♦ బుట్టి చేసెడి కర్మముల్
వేగ నీకు నొసంగుచుందును ♦ వేడుచుండెడి యోగులన్
బాగుగా దయఁ జూచి నీపద ♦ పద్మసన్నిధి జేర్పవే
శ్రీగుణాకర లోకపూజిత ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 36

కంతుసంహర నీపదంబులఁ ♦ గాంచియుండుట యొండెకం
జింతలెల్లను బాసి భక్తుల ♦ జేరియుండుట యొండు నా
యంతరంగమునందు సంస్మృతి ♦ యంటకుండుట యొండు ని
శ్చింత యొందును నాకొసంగుము ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 37

తాలిమిన్ వరమాదమాంబిక ♦ ధర్మశీలుని నందనన్
బాలుఁగా మదినెన్నుతించుచు ♦ సత్ప్రశంసను సల్పఁగా

బాలుఁడై బసవందుఁబుట్టఁగ ♦ వచ్చివానికిలింగముల్
శ్రీలసద్గళమందుఁగట్టవె ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 38

అంగజాంతకనీపదాబ్జము ♦ లంతరంగమునందుఁదా
రంగుఁగాఁగొనియాడనేరక ♦ లక్షయాత్రలకేగినన్
బొంగియాగములెన్నిచేసినఁ ♦ బోవునేభవబంధముల్
సింగమెక్కెడికల్కియేలిక ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 39

వాలఖిల్యమునీంద్రుఁడత్రియు ♦ వామదేవుఁడుశ్రీహరా
చాలనీపదపద్మయుగ్మము ♦ సన్నుతింపఁగదేవరా
తాలిమిన్ గృపఁజూచిముక్తిప ♦ దంబొసంగవెశంకరా
శ్రీలసద్గుణముక్తిదాయక ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 40

ఈనుహీన వరసిద్ధరాముని ♦ నింపుతోమునిపుత్రునిన్
సామియాశిరితొండభక్తుని ♦ సత్కృపన్ బసవేశ్వరున్
క్షేమమీరఁగఁజిక్కయాఖ్యుని ♦ బెక్కుభక్తులనెల్లఁగా
గ్రీమనోహరపావవేహర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 41

ఆలుబిడ్డలనెల్లఁబెంచుట ♦ కర్థముల్ గడుఁగూర్చితా
మూలఁబూడిచిడాచియెన్నఁడు ♦ ముష్టియైనను బెట్టకే
చాలధర్మవిహీనుఁడైభువి ♦ సంచరించెడులోభిదు
ష్టీలుఁడైచెడిపోకయుండునె ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 42

పుట్టితిన్ గదమాయచేతను ♦ భూతలంబునదేవనే
బుట్టినందుకునీపదంబుల ♦ బుద్ధినిల్పకవేగఁదా
నిట్టులట్టులఁబర్వులెత్తుచు ♦ కేమిసేయుదుమెట్టవిల్
జెట్టిమెట్టులఁబోతువోగదె ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 43

మానసమ్ముననిన్నుగానక ♦ మానవుండుపవాసముల్
స్నానసంధ్యలుసద్వ్రతంబులు ♦ జన్నముల్ జపయోగముల్
బూనిధర్మములెన్నిసల్పిన ♦ ముక్తిమార్గముగాంచునే
శ్రీనగాధిపధన్వచిన్మయ ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 44

కొంతకాలముపిల్లవాండ్రను ♦ గూడినిన్ననవైతిఁగా
గొంతకాలముచానలఁ గామది ♦ గోరినిన్ననవైతిఁగా
గొంతకాలముహీనజాతుల ♦ గొల్చినిన్ననవైతిగా
ఇంత జేరిచివేగఁబ్రోవర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 45

సోమశేఖరనీదురూపము ♦ జూచుకన్నులెకన్నులా
వామదేవుఁడనీదునామము ♦ బల్కువక్త్రమెవక్త్రమా
సామినీపదపద్మపూజల ♦ సల్పుచేతులెచేతులా
శ్రీమహేశసురేశశంకర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 46

బీదలౌనరకోటులెల్లను ♦ బెన్నిధిన్గనునట్లుఁగా
సాదరంబుననిన్నుగంటిని ♦ సామినీకృపచేతఁగా
బీదనౌననుగాంచిమేలుట ♦ బేర్మినీకదికీర్తిగా
శ్రీదయాంబుధిశంకరాహర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 47

ఏపురాకృతకర్మమోతను ♦ వెల్లరోగములీశ్వరా
తాపముంగలిగించుచున్నవి ♦ తాళలేమరశంకరా
దాపుజేరిచియాదరించెడి ♦ తండ్రివీవనుకొంటిరా
శ్రీపరాత్పరకావవేమిర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 48

పాపసంహరకోటిసూర్యుల ♦ భంగివెల్గెడిమూర్తివై
తాపసావళులెల్లభక్తిని ♦ దల్చుచుండెడిసామివై
నీపదంబులగొల్చుదాసుల ♦ నెమ్మిబ్రోచెడికర్తవై
శ్రీపరేశచెలంగుచుందువు ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 49

తల్లిదండ్రులమాటమీఱుచు ♦ దానధర్మవిహీనుఁడై
యెల్లకాలమునాలిమాటల ♦ కిష్టమొందుచులోభియై
కల్లలాడుచుమేలుగీడులు ♦ గానఁజేరనిమొడ్డవ
ర్తిల్లుచుండుననుముక్తిదాయక ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 50

పారిజాతసుపుష్పసారము • బట్టికోరెడి తుమ్మెదల్
పారునే మదనాళి చెంతకు • భక్తి నీపదపద్మముల్
సారసారెకు వేసుచుండెడి • సజ్జనావళి చిత్తముల్
చేరియన్యులఁ గొల్వనేర్చునె • శ్రీక రాజగదీశ్వరా॥ 51

కొండెగాళ్లను బాసిసజ్జన • గోష్ఠిసల్పుట మేల్గదా
చెండిపోతుల రోసిసద్గురుఁ • జేరియుండుట మేల్గదా
పండితావళి గన్నచోటను • భక్తి మ్రొక్కుట మేల్గదా
చెండియాపద లెల్లబోవర • శ్రీక రాజగదీశ్వరా॥ 52

దుష్టరోగములెల్ల మాన్పెడి దొడ్డవైద్యుఁడ వీవెగా
అష్టదుర్మద కాననంబుల • కగ్నిహోత్రుఁడ వీవెగా
దుష్టరాక్షసకోట్లనెల్లను • దుంపశూరుఁడ వీవెగా
శిష్టపూజిత శంకరాహర • శ్రీక రాజగదీశ్వరా॥ 53

నేనె దేహము నింద్రియాదులు • నేనె చిత్తము మానసం
బే నెకర్తను భోక్తనంచెద • నెన్నడెప్పుడు దేవనిన్
మానుగాఁగని యోగులందఱు • మక్కువన్ దగు నాసనా
సీనులైహరముక్తినొందిరి • శ్రీక రాజగదీశ్వరా॥ 54

ఎన్నఁగాఁ గొలనింకిపోయిన • నేగవేయుల మత్స్యముల్
పన్నగా సిరిబోవవేగమె • పాయరే తనచుట్టముల్
తిన్నగా మదిభ్రాంతులేగిన • దీరవే భవబంధముల్
చిన్నిజాబిలిదాల్ప శంకర • శ్రీక రాజగదీశ్వరా। 55

ముత్తెముల్ రతనాలునుండఁగ • భోగిహారము లేలనో
చిత్రజాంతక వల్వలుండఁగఁ • జీరగట్టవదేలనో
బుత్తి నీకలరారియుండఁగ • ముష్టిమెత్తుట యేలనీ
చిత్తమెవ్వరు గాననేరరు • శ్రీక రాజగదీశ్వరా। 56

ఎల్లకొండల నెత్తవచ్చును • నీదవచ్చును సాగరం
బెల్లకాలము కాననంబుల • కేగియుండగవచ్చునే

నెల్లచిల్వల బట్టవచ్చును ♦ నీభవాంబుధి నీదిరం
జిల్లుకన్నను ముక్తిదాయక ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 57

పాపకర్ముని గావరాదని ♦ పెక్కరింపక యుంటివో
కోపచిత్తుని బ్రోవరాదని ♦ కూర్మిజూడక యుంటివో
సాపరాధుఁడటంచు నించుక ♦ జాలినొందక యుంటివో
శ్రీపురందరసేవితా హార ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 58

ఎందుజూచిన నన్నుబోలెడి ♦ యొడ్డియెవ్వఁడు లేఁడుగా
ఎందుజూచిన నన్నుబోలెడి ♦ హీనుఁడొక్కఁడు లేఁడుగా
ఎందుజూచిన నన్నుబోలెడి ♦ యేదురాత్ముఁడు లేఁడుగా
చెందునాపద పాపిఁబ్రోవర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 59

నీవెతల్లివి నీవెతండ్రివి ♦ నీవెదాతవు బాంధవుల్
నీవె నెచ్చెలి నీవె నీడవు ♦ నీవెనాపతి సోదరుల్
నీవపుత్రులు నీవె మిత్రులు ♦ నీవె దైవము సర్వముం
జీవరక్షక కానరాహార ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 60

తల్లిదండ్రుల మాటమీఱక ♦ ధర్మబుద్ధి జెలంగుచుం
గల్లసంపదలందు భ్రాంతిని ♦ గల్గనీయక దేవనిన్
జల్లగామది గొల్చుచుండెడి ♦ సాధుసౌఖ్యము చేత రం
జిల్లిముక్తిపదంబు నొందెడి ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 61

చట్టిలోపల నున్నకప్పకుఁ ♦ జాలదిండి యొసంగవే
మొట్టనుండెడి కొండచిల్వకు ♦ మేతదప్పక పెట్టవే
ఇట్టి నేలుపగుజ్జుదేవర ♦ యప్పబత్తుల నేలుబల్
జెట్టి కూరిమిమీఱ బ్రోవర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 62

అయ్య నాకలుషంబులెన్నఁగ ♦ నబ్జసంభవుఁడైన యా
వెయ్యినాల్కల చిల్వయైనను ♦ వెన్నుడైనను జాలఁడో
వెయ్యినోళ్ల చిల్వగాలుప ♦ వెండిగుబ్బలి పంటబల్
జియ్యమెట్టుల బ్రోతువో వరద ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 63

పాంచభౌతిక దేహమందున ♦ బ్రాహ్మ్యరిల్లెడి యీశని
స్సంచితంబుగ గాననేర్చెడి ♦ యార్యులెవ్వరో వారలా
సంచితం బెడబాసినద్గతి ♦ జయ్యనం గొనుచుంబ్రికా
సించుచుందురు ముక్తిదాయక ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 64

ఏవిధ్యమైనను వేదధర్మము ♦ లేనొనర్పంగ లేదుగా
పావనంబగుసోమవారము ♦ భక్తినుండంగ లేదుగా
ఈవసుంధర దానధర్మము ♦ లేవి జేయంగ లేదుగా
శ్రీవిశుద్ధకటాక్షముంపుము ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 65

పామరుండని యెంచినన్నెడ ♦ బాసియుంటివి దేవరా
కాముకుండని యెంచి సత్కృప ♦ గావవైతివో శంకరా
తామసుండని యెంచి ప్రేమను ♦ దల్పవైతివి యీశ్వరా
శ్రీమహేశ్వర తప్పులెన్నకు ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 66

పుట్టియీభువిలోన జానెడు ♦ పొట్టకేగదలోకులన్
బట్టివేడుచు నిందనొందుచు ♦ భావజాంతక నిన్ను చే
పట్టనైతినియెట్లు చేసిన ♦ బాగొ శ్రీపరమేశనన్
జట్టిచందురుదాల్పశంకర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 67

నీలకంధర కావవేయని ♦ నిన్ను నాత్మనుగొల్వన
న్నేలవేమిపరాకుసేయగ ♦ నింతజాలము దేలనా
పాలిదేవుడవంటియాపద ♦ బాపుమంటినిసామిమో
శ్రీలసద్గజచర్మధారణ ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 68

పెక్కువేలుపు మూకనేలిన ♦ ప్రేమయెక్కడ బోయెనో
గ్రక్కునన్ మునిపుత్రుగాచిన ♦ గారమెక్కడ డాగెనో
అక్కరన్ జిరితొండ నేలిన ♦ యర్మిలెక్కడికేగెనో
చిక్కెయీమహ్వాయపూజితా హర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 69

భూతలంబున దుష్టసంసృతి ♦ బొందకుండుటయెన్నడో
పాతకావళిబాసిభక్తుల ♦ పంచ జేరుటయెన్నడో

భీతులైపోయిసద్గురు ♦ వెంట నుండుటయెన్నఁడో
శ్వేతశ్రీవృషభేంద్రవాహన ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 70

రోసియింద్రియజాలమున్విడి ♦ రోసిదుర్గుణజాలముఁ
రోసియీషణజాలమున్విడి ♦ రోసిదుష్కృతజాలముఁ
భాసురంబుగనిన్నుగొల్చెడి ♦ భక్తులెవ్వరొవారలో
శ్రీసదాశివముక్తులౌదురు ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 71

పన్నఁగా దనహస్తమందున ♦ బట్టిమేలగురత్నముఁ
జిన్నిగవ్వల రాతిపైభ్రమ ♦ జెందినట్టిదలోనమా
యన్నసీవు వెలుంగుచుండఁగ ♦ నరిక్రలిఁబరదైవముఁ
జెన్నుఁగానుతియించుమూఢుఁడు ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 72

జానుగా విషయాదివాంఛల ♦ జయ్యనన్ విడనాడితా
మేనిపై భ్రమబాసిచిత్తము ♦ మీపదంబులనిల్పుచున్.
స్వానుభూతిరసాబ్ధిజొచ్చిన ♦ సౌఖ్యమొందఁడెభక్తుఁడో
శ్రీనిరంజనముక్తిదాయక ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 73

గట్టులందునో చెట్టులందునో ♦ కాననంబులయందునో
పుట్టలందునో మెట్టలందునో ♦ పుణ్యభూములయందునో
ఎట్టిచోటనొపోవుదేహము ♦ దేమిశాశ్వతమంచునీ॥
చెట్టబట్టినవాఁడెధన్యుఁడు ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 74

ఇత్తడిన్ బుటముంచగానది ♦ యిత్తడేయవుగాక మేల్
పుత్తడేరహివెల్గుచుండునె ♦ మూఢచిత్తునకెన్నఁడున్
బత్తినీచరితంబుదెల్పిన ♦ బత్తుఁడేచరియించునే
చిత్తజాంతక లోకపాలక ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 75

తాతలెక్కడ పుత్రులెక్కడ ♦ తండ్రులెక్కడ సేవకుల్
భ్రాతలెక్కడ బావలెక్కడ ♦ భామలెక్కడ చుట్టముల్
మాతలెక్కడ మిత్రులెక్కడ ♦ మామలెక్కడ కాంచగా
స్వేతదేహమునీంద్ర వందిత ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 76

అంగజాంతక లోకపాలక ♦ యార్యపూజిత దేవరా
లింగపాపవిభంగ శ్రీనక ♦ లేశ్వరా కరుణాకరా,
మంగళాలయ శంకరా పర ♦ మాత్మ మక్కువ నేలరా
సింగమెక్కెడి లోటిమేలిక ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 77

పేర్మిమీరఁగ దుష్టబుద్ధికి ♦ బెక్కు నీతులఁ దెల్పినన్
దామసాదులణంగి సద్గుణ ♦ ధాముఁడై చరియించు మనే
పాముపిల్లను దెచ్చి మక్కువ ♦ బాలుఁబోయుచు బెంచినన్
శ్రీమహేశ విషంబుబోవునె ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 78

ముప్పునన్, యమదూత సంఘము ♦ ముంగలందగ నిల్చినన్
గొప్పగా శ్రమపెట్టుచుండఁగఁ ♦ గొల్తునో నిను గొల్వనో
ఇప్పుడే మదినీపదాబ్జము ♦ లింపుతోఁ భజియింపుదున్
జెప్పశక్యమె నీమహత్త్వము ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 79

శ్రీగజానన వందితా ముని ♦ సేవితా హరశంకరా
భోగిభూషణ కంజలోచన ♦ పూజితా కరుణాకరా
శ్రీగుణాకర దేవదేవ విరించి ♦ సన్నుత శ్రీహరా
శ్రీగిరీశ్వర ప్రోవరా హర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 80

కాలకూట విషంబు జేకొని ♦ కంఠమందున నిల్పియో
కాలకంధర ముజ్జగంబులఁ ♦ గాచినావని వేదముల్
మేలుగా మొరబెట్టుచుండెను ♦ మీచరిత్రము చిత్రమో
శ్రీలసత్ఫణిరాజకింకిణ ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 81

సాగరంబు హిమాంశుసింగని ♦ చాల బొంగినరీతిఁగా
నాగకంకణ కాంచిపొంగితి ♦ నయ్య నీవర తేజమున్
రోగజాలము బావిభక్తుల ♦ లోన జేరిచి ప్రోవరాఁ
శ్రీగుణాకర లోకపూజిత ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 82

మిత్తిమొత్తిన దేవరా,పర ♦ మేశ్వరా కరుణాకరా

బత్తుడై నను గాంచి ప్రోచెడి ♦ భారమెల్లను నీదెరా
చిత్తజాంతక శంకరాహర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 83

క్రూరమానసుడైన భూపతి ♦ గొల్చుచుండెడి మానవుల్
క్రూరులై చెడిపోకయుందురె ♦ కూడియేరులు వారిధిన్
జేరి తద్రుచి బాసియున్నవ ♦ జేరియుండవె దేవరా
శ్రీరమాపతిమిత్ర శంకర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 85

వేదమానవ కోటులందున ♦ ప్రేమ జాలఁగ నుంచియూ
వాదభేదములందు నెన్నఁడు ♦ వాంఛనొందక భక్తినీ
పాదపద్మయుగంబు నెగమ ♦ బట్టి గొల్చెడి సాధులన్
శ్రీదయాంబుధి యేలకుందువె ♦ శ్రీకరా జగదీశ్వరా 86

జెట్టివై త్రిపురాసురాదుల ♦ జెండివైచిన దేవరా
పట్టి మద్రిపులస్వధింపఁగ ♦ భారమా పరమేశ్వరా
ఎట్టి బాలిశుఁడైననిన్ స్మరి ♦ యింపఁ బ్రోతువు దేవరా
చిట్టి జాబిలి దాల్పశంకర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 87

కన్నతండ్రి సురేంద్రవందిత ♦ కాలకంధర దేవరా
పన్నగాధిప కంకణా భవ ♦ భంజనా పరమేశ్వరా
మిన్ను జుట్టును మన్ను తేరును ♦ మెట్టవిల్ గలశంకరా
చెన్నుగా దయజూచి కావర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 88

మానవావళిఁ గుచ్చితాత్ముఁడు ♦ మంచిగాఁగను పట్టెనన్
వానితోడను జెల్మ జేసిన ♦ వాఁడు చెందును కీడిలన్
బోనుగానక భక్ష్యమారసి ♦ పోయి చిక్కదె; కొక్కఁదా
శ్రీనగాధిపజామనోహర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 89

పెక్కు లాజరతారుచీరలు ♦ పెట్టిలోపలనుండగా
బక్కవారగని చీల్చివేయక ♦ బాయునే యలచిమ్మటల్
చక్కగానిల క్రూరచిత్తులు ♦ సాధులన్ గని సేగబల్
చిక్కనీఁగదు బెట్టికొట్టరె ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 99

ఎంతబిల్చిన బల్కవేమిర ♦ యింతపంతము చేలనో
కంతుసంహార పేదనైనను ♦ గావకుండుట యేలనో
సంతతంబును వేడుచుండఁగ ♦ జాలినొందవ దేలనో
చింతలెల్లను బాపి ప్రోవర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 10

ఎల్లవృక్షచయంబు నీదిగొ ♦ యెల్లభూములు నీవియే
యెల్లభూతచయంబునీదియె ♦ యెల్లదిక్కులు నీవియే
యెల్లసౌఖ్యచయంబు నీదియె ♦ యెల్లశాస్త్రమునీదియే
చెల్లునీకు సృజింపఁ జంపను ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 92

చక్కగా భువి గూరుచుండి వి ♦ శాలమైతగుఁ గాయమున్
నిక్కఁబెట్టుచు భ్రూయుగంబున ♦ నిల్పిదృష్టి వెలుంగుచున్
చిక్కులౌ భవబంధవాంఛ ♦ జెందనియ్యని యోగికిన్
జిక్కదా యలముక్తిభావి ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 93

పాపకర్మలు చాలమేలుఁగఁ ♦ బైకిఁగన్పడుచుండినన్
లోపలంగల దుర్గుణంబులు ♦ డుల్ల నేరవు దేవయా
వేపకాయలు పైకినున్నఁగ ♦ వెల్గుచుంగనుపించినన్
శ్రీపరాత్పర చేదుబోవునె ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 94

మ్రొక్కెదన్ బరమేశ శంకర ♦ మ్రొక్కెదన్ రిపునాశకా
మ్రొక్కెదన్ గజదైత్యభంజన ♦ మ్రొక్కెదన్ వృషవాహనా
మ్రొక్కెదన్ సురరాజపూజిత ♦ మ్రొక్కెదన్ భవభంజనా
చిక్కులన్ వడిబాపి ప్రోవర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 95

పాహిమాం శివపాహిమాంభవ ♦ పాహిమాం కరుణానిధే
పాహిమాం హరపాహిమాం సుర ♦ పాలశ్రీసుగుణాంబుధే
పాహిమాంపర పాహిమాంపర ♦ పాహిమామని వేడుదున్
శ్రీహిమాంశుకిరీటశంకర ♦ శ్రీకరాజగదీశ్వరా॥ 96

దండమో శివదండమో భవ ♦ దండమో సురపాలకా
దండమో పరమేశ శాశ్వత ♦ దండమో త్రిపురాంతకా

దండమో సురరాజవందిత ♦ దండమో శివనాయకా
చెండవే కలుషంబులెల్లను ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 97

ఏనెఱుంగను వేదశాస్త్రము ♦ లేనెఱుంగ బురాణముల్
నేనెఱుంగను లక్షణంబును ♦ నేనెఱుంగను గావ్యముల్
నేనెఱుంగ నిఘంటుబృందము ♦ నేనెఱుంగ బ్రబంధముల్
శ్రీనగేశ్వర శంకరాహర ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 98

శంకరాహర మండవేముల ♦ సత్కులాంబుధి సోముఁడౌ
వేంకటేశ్వర భక్తిశోభిత ♦ వెంగయాఖ్యుని పుత్రుఁడన్
వెంకయాఖ్యుఁడ మత్తకోకిల ♦ వృత్తమచ్ఛతకంబునో
జింక దాలుప స్వీకరింపుము ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 99

వందనంబు మహేంద్రవందిత ♦ వందనంబు పరాత్పరా
వందనంబు దయానిధీ ముని ♦ వందితా పరమేశ్వరా
వందనంబు మహేశ శాశ్వత ♦ వందనంబు సురేశ్వరా
చెందదే నిను గొల్వబున్నము ♦ శ్రీకరా జగదీశ్వరా॥ 100

మంగళంబహిరాజకంకణ ♦ మంగళంబు గణేశ్వరా
మంగళంబమరేంద్రవందిత ♦ మంగళంబు పరేశ్వరా
మంగళంబమరాళిపూజిత ♦ మంగళంబమరేశ్వరా
సింగమెక్కెడి చాన యేలిక ♦ శ్రీకరా జగదీశ్వరా. 101

సమాప్తము.

ప్రకటన

కొలది ప్రతులు మాత్రము గలవు	విశేశ్వరపు సుబ్రహ్మణ్య శాస్త్రి కృతములు	త్వరపడినగాని ప్రతులు దొరకవు

1. ప్రశ్నోత్తర రత్నమాల. శ్రీశంకరాచార్యులవారి యమూల్య శ్లోకములును వానికి సరియగు ముద్దులు మూటగట్టు తెలుగు పద్యములును నిందు గలవు. ఇందులేని జాతి మత నీతివిషయము లింకొకచో నుండవు. ముముక్షువులకింతకన్న జక్కని పఠనీయ గ్రంథము వేఱొండు లేదు. శంకరుని యూహలన్నియు నిందిముడ్చబడియున్నవి. వెల పోస్టేజి కాక రు 0-4-0

2. దమయంతీ స్వయంవరము. ఇందలి శైలి మృదు మధురము పద్యములు మనోహరములు కథాసందర్భ మపూర్వము. నల దమయంతుల వివాహ మింతచక్కగా నెందును నిదివరకభివర్ణింపబడి యుండలేదు. చదివినవారే మఱల మఱల జదువుచున్నారు. కొనినవారే మఱల మఱల గొనుచున్నారు వెల పోస్టేజి కాక రు 0-2-0

3. కేశవశతకము. ఇందు భక్తిజ్ఞాన వైరాగ్యములు మూర్తీభవించియున్నవి. ప్రతిపద్యము నమూల్యమని పెక్కు పండితులభిప్రాయము లిచ్చియున్నారు. విపులమగు టీకతోగూడ ముద్దులొలుకునట్లు ముద్రింపంబడినది. వెల పోస్టేజి కాక రు 0-4-0

☞ పై పుస్తకములొకమారుగా కొనువారికి పోష్టుఖర్చు మేమే వహింతుము.

వర్తకులకు మంచికమీషను ఇయ్యబడును.

వలయువారిట్లు వ్రాయుడు

విశేశ్వరపు భాస్కరమూర్తిగారు

కాకినాడ, రామారావుపేట.

లేక

మేనేజరు

కమలా ముద్రాక్షరశాల, కాకినాడ.